క్లుప్తంగా

యువత క్రీడల్లో రాణించాలి



మహబూబాబాద్ అర్బన్: యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యా భారతి గురుకుల పాఠశాల కరస్పాండెంట్ తక్కెళ్లపల్లి ప్రభాకర్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలో ముత్యాలమ్మ గూడెం రెండో వార్డులో ఆదివారం ముత్యాలమ్మ గూడెం క్రికెట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మొదటి స్థానంలో మహబూబాబాద్ చికాక్ 11జట్టు గెలుపొందిందని, రన్నర్ ముత్యాలమ్మ గూడెం యూత్ నిలిచిందన్నారు.

శ్రీగురు పురస్కారం ప్రదానం



కేసముద్రం: హైదరాబాద్‌లో మహాశాస్తా సంఘం ట్రస్టు ఉప్పల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీగురు పురస్కారం ప్రదానోత్సవ కార్యక్రమంలో, కేసముద్రం ధర్మశాస్త దేవాలయ కమిటీకి చెందిన 8మంది గురుస్వాములు ఆదివారం శ్రీగురుపురస్కారాన్ని అందుకున్నారు. గురుస్వాములైన పాలెపల్లి యాకుబ్‌రెడ్డితోపాటు, ఓలం చంద్రశేఖర్, బోగోజు నాగేశ్వరాచారి, తరాల సంపత్, వేముల వెంకటేశ్వర్‌రెడ్డి, గాంతి వెంకట్‌రెడ్డి, కొత్తపల్లి శేఖర్, చింత నాగేశ్వర్‌రావు అందుకున్నారు.

న్యాయం చేయాలి



మరిపెడ రూరల్: ఆయిల్ ఫాం తోటకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాకు చెందిన గిరిజన బాధిత రైతు జర్పుల కేవుల వేడుకున్నాడు. ఈసందర్భంగా ధ్వంసం చేసి ఫెన్సింగ్ వద్ద ఆదివారం ఆందోళన వ్యక్తం చేశాడు. సదరు వ్యక్తిపై మరోసారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, చర్య తీసుకొని న్యాయం చేయాలని రైతు వేడుకున్నాడు.

మూడు రోజులుగా భగీరథ నీళ్లు బంద్



మరిపెడ రూరల్: మరిపెడ మండలం వీరారం గ్రామానికి గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా కావడంలేదు. నీటి కోసం గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఫారెస్ట్ అధికారులు గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపుల మొక్కలు నాటేందుకు జేసీబీతో గుంతలు తవ్విస్తున్నారు. ఈ క్రమంలో మిషన్ భగీరథ పైపు లైన్‌లు పలు ప్రదేశాల్లో ధ్వంసమైంది. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేపట్టిన అంతరాయం లేకుండా మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వీరన్న సన్నిధిలో భక్తుల సందడి



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి క్యూలో నిలబడి స్వామిని దర్శించుకున్నారు.

అందని సాయం

కురవి: గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల ముంపునకు గురైన వరద బాధితులకు పరిహారం అందలేదని సీపీఎం కురవి గ్రామ శాఖ కార్యదర్శి కట్ల కృష్ణయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా కురవి గ్రామంలో వరదలో నష్టపోయిన బాధితులకు పరిహారం అందలేదని తెలిపారు. కలెక్టర్ స్పందించి పరిహారం అందేలా చూడాలని, లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

● రైతుభరోసా ఇవ్వాలని బీఆర్ఎస్ ధర్నా



నెల్లికుదురు: మాట్లాడుతున్న శంకర్‌నాయక్



దోర్నకల్: ధర్నాలో మాట్లాడుతున్న రెడ్యానాయక్



కేసముద్రం: రాస్తారోకో చేస్తున్న నాయకులు

నెల్లికుదురు: స్థాయికి మించి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతోపాటు ప్రజలందరినీ మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పార్టీ అధిష్టానం పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ధర్నాలో శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, నాయకులు నవీన్‌రావు, జగ్గయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, భీముడు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశలు ఆవిరయ్యాయి..

దోర్నకల్: అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పెట్టుకున్న ఆశలు ఆవిరయ్యాయని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పేర్కొన్నారు. స్థానిక గాంధీ సెంటర్‌లో ఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుధర్నాలో పాల్గొన్న రెడ్యానాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంతోపాటు పాలనాపరంగా అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కత్తెరసాల విద్యాసాగర్, ధరంసోత్ బాలునాయక్, చేరెడ్డి భిక్షంరెడ్డి, తుమ్మ వెంకటరెడ్డి, కల్లెడ సతీష్‌కుమార్‌గౌడ్, అంకెపాక అరుణ, తేజావత్ సంధ్యారాణి, మోనికాయశోధర్ జైన్, పోటు జనార్దన్, పాండునాయక్, గౌస్ పాల్గొన్నారు.

కేసముద్రం: రైతుభరోసా ఇవ్వకుండా ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు నీలం దుర్గేష్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం మాటను తప్పిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, కేసముద్రం సొసైటీ చైర్మన్ దీకొండ వెంకన్న, పట్టణ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, జాటోత్ హరీశ్ నాయక్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, మోడెం రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు: ఆరు గ్యారంటీల హామీతో పాటు రైతుభరోసా అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఆరె వీరన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ధర్నా చేపట్టారు.

కొత్తగూడ: రైతుభరోసా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ఆదివారం మండల ద్రంలో రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడారు. కార్యక్రమంలో బానోతు నెహ్రూనాయక్, బాలకొమురు, బానోతు వీరన్న, మోకాళ్ల సంతోషారాణి పాల్గొన్నారు.

బయ్యారం: రైతుభరోసా పథకంను ఖరీఫ్‌కు కాకుండా రబీ నుంచి ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రకటించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం బయ్యారంలో బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణేష్, సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు శ్రీకాంత్, ఐలయ్య, మురళీకృష్ణ, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.



గార్లలో రాస్తారోకో..

గార్ల: రైతుభరోసా పథకాన్ని ఈ ఖరీఫ్ పంటకు ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడాన్ని నిరసిస్తూ ఆదివారం గార్లలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రెడ్డిమల్ల ఉమేష్‌గౌడ్, బండారి వెంకట్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

గూడూరు: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 21నుంచి31 వరకు ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు సీఐ కె.బాబూరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు సెల్ ఫోన్ వినియోగంపై వ్యాస రచన పోటీలు నిర్వహించగా, డిగ్రీ ఆపై విద్యార్థులకు తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర అనే అంశంపై ఆన్‌లైన్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 27 వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష రాసి అప్‌లోడ్ చేసుకోవాలని, వివరాలకు గూడూరు పోలీసులను సంప్రదించాలని సీఐ తెలిపారు.

కేసు నమోదు చేయాలి

మహబూబాబాద్ రూరల్: దళితుల భూములకు బ్యాంక్ రుణాలు ఇవ్వనని నిరాకరించిన బ్యాంకు మేనేజర్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఎం మండల నాయకులు పులి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని జంగిలిగొండ గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామ కమిటీ సమావేశం ఓర్సు కుమారస్వామి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జంగిలిగొండ గ్రామంలోని దళితుల పట్టా భూములకు మహబూబాబాద్ డీసీసీబీ బ్యాంకు మేనేజర్ రుణాలు ఇవ్వనని, అవి అసైన్డ్ భూములని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో గోల్కొండ మల్లయ్య, ఉప్పుల మల్లయ్య, సుభద్ర, జయమ్మ, లింగయ్య, పూలమ్మ, రాజేష్, బుచ్చమ్మ, గుట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

‘ఏజెన్సీ చట్టం పేరుతో బెదిరింపులు’



సీఐ, ఎస్సైలకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

గూడూరు: ఏజెన్సీ చట్టం పేరుతో ఇద్దరు వ్యక్తులు బెదిరిస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని ట్రైబల్ అండ్ నాన్ ట్రైబల్ కన్వీనర్ కత్తి స్వామితోపాటు గ్రామస్తులు ఆదివారం ఫిర్యాదు చేసినట్లు సీఐ కె.బాబురావు, ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని ఏపూరుకు చెందిన బానోతు చందూ, చెంద్రుగూడెంకు చెందిన బానోతు లాలు అనే ఇద్దరు వ్యక్తులు ఏజెన్సీ చట్టం పేరుతో మండల కేంద్రంలో కొత్తగా ఇళ్లు నిర్మించుకుంటున్న గిరిజనేతరులు, కొంతమంది గిరిజనులపై కొంతకాలంగా బెదిరింపులకు పాల్పడుతూ, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తెలిపారు. పూర్వం నుంచి ఏజెన్సీ మండల కేంద్రంలో నివసిస్తున్న తమకు వారి నుంచి రక్షణ కల్పించాలని, వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరినట్లు పోలీసులు తెలిపారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడతామన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్లు

నెహ్రూసెంటర్: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షేపార్డ్, లయన్స్ చారిటబుల్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం పది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేసినట్లు ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ రోయురు సురేష్, సెక్రటరీ డాక్టర్ దారావత్‌రెడ్డి నాయక్ తెలిపారు. కార్యక్రమంలో బాలునాయక్, రాజశేఖర్, అఖిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

నర్సింహులపేట: నేడు (సోమవారం)చిన్నగూడురు మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఏఈ పాండు నాయక్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చర్య తీసుకోవాలి

నర్సింహులపేట: మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో కల్లు తీస్తున్న తాటి చెట్టును గీత కార్మికులకు సమాచారం ఇవ్వకుండా నరికివేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని గౌడ సంఘం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ డిమాండ్ ఆదివారం డిమండ్ చేశాడు. గీత కార్మికులు రమేశ్, వెంకన్న , కృష్ణ, శ్రీను, వీరన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

కేసముద్రం: ఈనెల 28న హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు చొప్పరి శేఖర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.

కొమురం భీమ్ ఆశయాలను సాధిస్తాం



నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

కొత్తగూడ: కొమురం భీమ్ వర్ధంతి వారోత్సవాలు పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆదివాసీ సంఘాల నాయకులు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపెందర్, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ ఉద్యోగుల సంఘం, ఆదివాసీ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

గూడూరు: కొమురం భీమ్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో కొమురం భీమ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సారయ్య, కృష్ణమూర్తి, స్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

గార్ల: తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10,000 చొప్పున రైతుల అకౌంట్లలో పరిహారం జమ చేసినందున సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం గార్లలో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యుడు రావూరి వెంకట్రామయ్య, జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్‌లాల్, గుండా వెంకట్‌రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం పాల్గొన్నారు.

వర్గీకరణ చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలి



మాట్లాడుతున్న పీరయ్య

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య మాదిగ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జ్ మంద యాకమల్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ స్వాగతిస్తామని అసెంబ్లీ సాక్షిగా నమ్మబలికిన సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ చేపట్టకుండానే కొలువులు ఎలా భర్తీ చేస్తారన్నారు. కార్యక్రమంలో నాయకులు రజియా, భిక్షపతి, సైదులు, భాస్కర్, ప్రవీణ్, రవికిరణ్, వంశీ పాల్గొన్నారు.

మధ్యవర్తులతో పార్టీకి ప్రమాదం



మాట్లాడుతున్న యాదవరెడ్డి

నెల్లికుదురు: మండలంలోని కొంతమంది మధ్యవర్తులు నాయకత్వం వహిస్తూ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్‌ను, డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డిని తప్పుదోవ పట్టిస్తూ పార్టీలో గ్రూపు తగాదాలకు తెరలేపుతున్నారని హెచ్చరించామని దానిని వక్రీకరించి ఎమ్మెల్యేను దూషించారని అనడం సరికాదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆదివారం ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన ఎమ్మెల్యే వద్ద దొరల పెత్తనం ఏంటని ఇప్పటికైన గిరిజనులను ఎమ్మెల్యే వద్ద తమ గోడు వినిపించుకోనివ్వరా అని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు వీరన్న, సుందర్, లక్ష్మణ్‌లు మండిపడ్డారు.

‘గోర్ మళావో’ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సురేష్, తదితరులు

మహబూబాబాద్ రూరల్: సంగారెడ్డి జిల్లాలో నవంబర్ 24, 25వ తేదీల్లో ‘గోర్ మళావో’కార్యక్రమం నిర్వహిస్తున్నారని గోర్ సేన జిల్లా అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్ అన్నారు. ‘గోర్ మళావో’ కరపత్రాలను మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామ శివారు భజనతండా జెండాల గద్దె వద్ద ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కునుసోత్ హట్యానాయక్, జిల్లా గోర్ శిక్వాడి కార్యదర్శి బానోత్ బిక్కు నాయక్, కోఆర్డినేటర్ సుధాకర్ నాయక్, లావుడియా సాగర్నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో 1981-82 బ్యాచ్ విద్యార్థులు

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌కి చెందిన 1981–82 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఈ మేరకు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని, ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు.

మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్‌కి చెందిన 1998–99 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఒకేచోట కలుసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొత్త జగన్మోహన్ రెడ్డి, రూరల్ సీఐ పులిగిల్ల నవీన్, నరసింహస్వామి, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, అరుణ, వెంకన్న, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం

చిన్నగూడూరు: మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు షేక్ అబ్బాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ రూ.5వేల ఆర్థికసాయాన్ని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో దేశగాని కృష్ణ, బీసు మల్లేశం పాల్గొన్నారు.

గ్రామ శాఖ కార్యదర్శిగా ఉప్పలయ్య

మరిపెడ రూరల్: మండలంలోని అబ్బాయిపాలెం సీపీఐ(ఎం) గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కొండ ఉప్పలయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన సీపీఐ(ఎం) 9వ మహాసభలో గ్రామ శాఖ కార్యదర్శిగా ఉప్పలయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. మరో 10మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నారు.

వీల్‌చైర్ అందజేత



కురవి: మండలంలోని రాజోలు గ్రామానికి చెందిన నల్లవీరభద్రం-వెంకటమ్మ కుమారుడైన దివ్యాంగుడు నరేష్‌కు కురవికి చెందిన యూట్యూబర్ గంగరబోయిన రఘు ఆదివారం వీల్‌చైర్‌ను అందజేశారు. కార్యక్రమంలో గూడూరు సంతోష్, యాకన్న, బండారి కార్తీక్ పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

కురవి: మండల కేంద్రంలో నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

సర్వర్‌ను పునరుద్ధరణ చేయాలి

కేసముద్రం: రాష్ట్ర వ్యాప్తంగా భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సర్వర్ పనిచేయడంలేదని, దీనిపై ప్రభుత్వం స్పందించి వెంటనే పునరుద్ధరణ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.

వైకుంఠ రథాల ఏర్పాటుపై సమావేశం

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో రెండు వైకుంఠ రథాలను ఏర్పాటు చేయాలంటూ గ్రామ పెద్దలు, పార్టీలకు అతీతంగా గ్రామస్తులు వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్కులో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామస్తుల కోరిక మేరకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎస్ఎం.హుస్సేన్‌లు స్పందించి, రెండు వైకుంఠ రథాలను వచ్చే జనవరి లోపు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు వద్దిరాజు పెద్ద వెంకన్న తెలిపారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్: తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన సంఘటన మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఆమనగల్ గ్రామానికి చెందిన పూజారి ఉపేందర్ రోజు మాదిరిగానే కల్లు గీసేందుకుగాను గ్రామ శివారులోగల తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు ఉపేందర్ జారి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన వెన్నుపూసకు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం మానుకోట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి అక్కడ ప్రాథమిక చికిత్స చేశాక మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

ఎంపీ పరామర్శ

కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి శివారు మెగ్యాతండాకు చెందిన లకావత్ మౌనిక అనే మహిళ పిడుగుపాటుకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని ఎంపీ పోరిక బలరాంనాయక్ ఆదివారం పరామర్శించి, ఓదార్చారు. ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, పీసీసీ సభ్యుడు దస్రూనాయక్ పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ..

మహబూబాబాద్ రూరల్: గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరం ప్రకాశ్‌రెడ్డిని జంగిలిగొండ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. నాయకులు గుగులోతు వెంకట్ నాయక్, పోతరాజు రాజు, లింగాల వీరభద్ర గౌడ్, శంకర్ నాయక్, గుగులోతు నరేష్ ఉన్నారు.

కమిటీల్లో విపక్షాలకు అవకాశం కల్పించాలి



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

మరిపెడ రూరల్: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఇందిరమ్మ కమిటీల్లో అన్ని విపక్ష పార్టీలకు అవకాశం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య డిమాండ్ చేశాడు. ఆదివారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శాఖ మహాసభ జిన్నా లచ్చయ్య అధ్యక్షతన జరిగింది. సీనియర్ నాయకులు జినక ఎర్ర వెంకన్న ముందుగా ఎర్రజెండాను ఎగురవేశాడు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, వెంకన్న, రాజన్న, సోమన్న, ఉప్పలయ్య, ఎల్లయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.